# 2 థెస్సలొనీకయులకు

## ప్రాథమిక సమాచారము

పుస్తకము పేరు: 2 థెస్సలొనీకయులకు; రచయిత: పౌలు; విభాగము: క్రొత్త నిబంధన; వర్గము: పౌలు పత్రికలు; రచనాకాలము: క్రీ. పూ 51 – 52; చరిత్ర కాలము: N.A; వ్రాయబడిన స్థలము: కొరింధు; ఎవరికొరకు: థెస్సలొనీకలోని క్రైస్తవులకు; పుస్తకము సంఖ్య: 53; క్రొత్త నిబంధన నందు: 14; పౌలు పత్రికలు నందు: 9; అధ్యాయములు: 3; వచనములు: 47; ముఖ్యమైన వ్యక్తులు – పౌలు, సీల, తిమోతి. ముఖ్యమైన ప్రదేశములు – థెస్సలొనీక.

## ఈ పుస్తకాన్ని వ్రాసినదెవరు?

పౌలు ఒకనగరాన్ని సందర్శించి, వారాలు లేదా నెలలు సువార్తను ప్రకటించి విశ్వాసములోనికి మారిన వారిని మార్గ నిర్దేశం చేయడం ద్వారా సంఘమును స్థాపించినంతమాత్రమున ఇది క్రొత్త సంఘమును మత భ్రష్టుల నుండి కాపాడ లేక పోయింది. వాస్తవానికి, ఏదైనా క్రొత్త సంఘము యొక్క అపరిపక్వత అనేది సత్యాన్ని తప్పు దారిపట్టించడానికి మరియు వక్రీకరించడానికి ఉద్దేశించిన వారికి సరైన లక్ష్యాన్ని సమర్పిస్తుంది. తన స్నేహితుల గురించి మరియు తప్పుడు  బోధకులవలన వారు ఎదుర్కొంటున్న కష్టాల గురించి ఆందోళన చెందుతున్న పౌలు, థెస్సలొనీకలోని విశ్వాసులకు, అనగా అనుభవములేనివారైనను త్వరితంగా అభివృద్ధినొందుచున్న వారిని ప్రోత్సహించాలనే ఆశతో ఈ రెండవ లేఖ రాశాడు.

## మనమెక్కడ ఉన్నాము?

పౌలు మొదటి పత్రిక రాసిన కొద్దినెలల్లో నేక్రీ.శ. 51 లో కొరింథు నుండి 2 థెస్సలొనీకయులను వ్రాసాడు. రెండవ పత్రిక యొక్క విషయం మొదటి దానితో అనేక నేపథ్య సారూప్యతలను కలిగి ఉన్నందున, పౌలు బహుశా ఈ నగరం నుండి రెండవ నివేదికను అంత్యకాలానికి సంబంధించిన ప్రశ్నలు లేదా సమస్యలను వివరిస్తూ అందుకున్నాడు. పౌలు యొక్క అనేక సూచనలు థెస్సలొనీకలో కొందరు ఈ క్రొత్తవిశ్వాసులను ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టిస్తున్నారని సూచిస్తున్నాయి, తప్పుడు బోధకులు పౌలు నుండి వచ్చినట్లుగా కనిపించేలా పత్రికలను నకిలీ చేసేంత వరకు పరిస్థితి వచ్చింది (2 థెస్సలొనీకయులకు 2:2). అందువల్ల, అపొస్తలుడు ఈ పత్రికలో థెస్సలొనీకయులు యుగాంతమును గూర్చిన తన అభిప్రాయాలను మాత్రమే కాకుండా, అతనిచే వ్రాత ఎలా ఉందో అర్థం చేసుకునేటట్లుగా, అలాగే వారు అతని పత్రికలను నిశ్చయముగా గుర్తించగలుగునట్లుగా (3:17) తగు జాగ్రత్తలు తీసుకున్నాడు.

## 2థెస్సలొనీకయులకు ఎందుకంత ముఖ్యమైనది?

రెండవ థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక యుగాంతమునుగూర్చి అందించే వివరణాత్మక బోధన ద్వారా ప్రత్యేకించబడింది. తప్పుడు బోధకులు పౌలు నుండి వచ్చినట్లుగా నకిలీ పత్రికలను ప్రదర్శిస్తూ, థెస్సలొనీక

విశ్వాసులకు ప్రభువు దినం ఇప్పటికే వచ్చేసిందని చెబుతున్నారు. ఉగ్రత దినము భూమి మీదికి రాకముందే వారు ఎత్తబడతారని పౌలు తన మునుపటి పత్రికలో ప్రోత్సహించినందున ఈ తప్పుడు బోధకుల బోధ వారికి చాలా ఇబ్బందికలిగించింది. కాబట్టి పౌలు ఈ భవిష్యత్కాలమలకాలం ఇంకా రాలేదని వారికి వివరించాడు, ఎందుకంటే ఒక నిర్దిష్ట "పాప పురుషుడు" ఇంకా బయటపడలేదు (2 థెస్సలొనీకయులకు 2:3). దానియేలు, మత్తయి మరియు ప్రకటనలోని ఇతర భాగాలతో పోల్చిచూస్తే ఈ వ్యక్తి మరెవరోకాదు అంత్యక్రీస్తని తెలుస్తుంది. కానీథెస్సలొనీకయులను ఆందోళన చెందవద్దని పౌలు ప్రోత్సహించాడు, ఎందుకంటే ఒకమర్మమైన అడ్డగించుచున్న వాడు భూమి నుండి తొలగించబడేవరకు అంత్యక్రీస్తు రాడు, థెస్సలొనీకయులకు అతని గుర్తింపు స్పష్టంగా తెలుసు (2:6-7).

ఈ అడ్డగించువాని యొక్క గుర్తింపు చాలా చర్చనీయాంశమైంది. అయినప్పటికీ, ఆ అడ్డగించువాడు చేసే పని యొక్క స్వభావం కారణంగా, ఆయన సంఘము ద్వారా విమోచనతో పనిచేసే దేవుని ఆత్మయై ఉండవచ్చు. విశ్వాసులు ఎత్తబడి భూమిని విడిచిపెట్టినప్పుడు, మిగిలి ఉన్న వారందరూ శ్రమయొక్క ఉగ్రతను అనుభవిస్తారు.

## 2థెస్సలొనీకయులకు యొక్క ఉద్దేశమేమిటి?

తప్పుడు బోధకుల ఒత్తిడిలో తమవి శ్వాసంలో దృఢముగా నిలబడటానికి ప్రయత్ని స్తున్న థెస్సలొనీక విశ్వాసులపట్ల ఆందోళన చెందుతున్న అపొస్తలుడైనపౌలు, థెస్సలొనీకయులకు క్రీస్తు భవిష్యత్రాకడపై వారి నిరీక్షణ అనేది వారి బాధలలో వారికి ప్రోత్సాహంగా ఉపయోగపడాలని, ఆయన కొరకు బాధ్యతాయుతంగా జీవించటానికి వారిని ప్రేరేపించాలని ఈ లేఖలో బోధించాడు. ఇంత లోతుగా కలిగియున్న విశ్వాసం ఫలితంగా పౌలు యేసును గూర్చిన తన బోధను ఎల్లప్పుడూ ఆచరణాత్మక ఎదుగుదలతో అనుసంధానించాడు.

## నేను దీన్ని ఎలా వర్తింపజేయాలి?

భౌతికమైనవాటిమీద దృష్టిసారించే సమాజంలో క్రమశిక్షణ మరియు ఆశానిగ్రహము అనే రెండులక్షణాలు చాలా శీఘ్రముగా గతించిపోతాయి. అందువల్ల ప్రజలు తమ జీవితాలను నిర్దేశించాల్సిన ఆత్మీయ వాస్తవాలను మరచిపోతారు. ఆర్థిక మరియు భౌతిక విజయంతో, ఈ రోజు చాలామంది వికృత మరియు సోమరితనముతో కూడిన ఉనికిలోనికి వచ్చారు. అది ఇతరులపట్ల, ప్రత్యేకించి మన వ్యక్తిగత, శరీరకమైన కోరికలకు విరుద్ధముగా ఉండేవారికొరకు పెద్దగా విచారించదు. మీరు బాగా జీవించి ఇతరులకు సేవచేయాలన్న దేవుని కోరికతో మీరోజువారీ జీవితం ఎలా విభేదిస్తుంది? క్రీస్తునందు నిరీక్షణ దైవిక జీవనంలో ఓర్పును ప్రోత్సహిస్తుందని పౌలుకు తెలుసు. ఈ నిరీక్షణే ఈ రోజు మనకు లోపించినది. ఈ లోపమే స్వార్థము పెరిగిపోవటానికి ఒక పెద్ద కారణమైయ్యింది. మీరు 2 థెస్సలొనీకయుల మాటలను చదువుతున్నప్పుడు, మీ నిరీక్షణను రగిలించేవిగాను, దేవుని ఘనపరచే శ్రద్ధగల త్రోవల్లో జీవించునట్లు మీ కోరికను ప్రజ్వలింపచేయుటకు ఆ మాటలను అనుమతించండి.

# ప్రధాన అంశములు

## పీడించడం

కష్టాలు మరియు పరీక్షలు ఉన్నప్పటికీ పట్టుదలతో ఉండమని పాల్ చర్చిని ప్రోత్సహించాడు. దేవుడు తన నమ్మకమైన అనుచరులకు విజయాన్ని తెస్తాడు మరియు వారిని హింసించే వారికి తీర్పు తీరుస్తాడు. దేవుడు మనకు తన శక్తిని ఇవ్వడం ద్వారా మరియు హింసను భరించడంలో సహాయం చేయడం ద్వారా మన విశ్వాసానికి ప్రతిఫలమిస్తానని వాగ్దానం చేశాడు. మన విశ్వాసం కోసం బాధలు క్రీస్తును సేవించడానికి మనల్ని బలపరుస్తాయి. మనం ఆయనకు నమ్మకంగా ఉండాలి.

## క్రీస్తు తిరిగి రావడం

ప్రభువు ఏ క్షణమైనా రాగలడని పౌలు చెప్పినందున, థెస్సలొనీకలోని విశ్వాసులలో కొందరు క్రీస్తు కొరకు ఎదురుచూడుటకు పని చేయడం మానేశారు. క్రీస్తు తిరిగి వచ్చి తనపై నమ్మకం ఉంచే వారందరికీ పూర్తి విజయాన్ని తెస్తాడు. మనం సిద్ధంగా ఉంటే, ఆయన ఎప్పుడు తిరిగి వస్తాడనే దాని గురించి మనం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనం స్థిరంగా నిలబడాలి, పని చేస్తూనే ఉండాలి మరియు క్రీస్తు కోసం వేచి ఉండాలి.

## గొప్ప తిరుగుబాటు

క్రీస్తు తిరిగి రావడానికి ముందు, చట్టవిరుద్ధమైన వ్యక్తి (అంత్యక్రీస్తు) నేతృత్వంలో దేవునికి వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటు జరుగుతుంది. దేవుడు తిరుగుబాటుదారులపై తీర్పును తీసుకురావడానికి ముందు చెడు చేసేవారిపై ఉన్న అన్ని అడ్డంకులను తొలగిస్తాడు. క్రీస్తు విరోధి చాలా మందిని మోసం చేయడానికి ప్రయత్నిస్తాడు. చెడు పెరుగుతుందని చూసినప్పుడు మనం భయపడకూడదు. ప్రపంచం ఎంత దుర్మార్గంగా మారినా దేవుడు అదుపులో ఉంటాడు. సాతాను దాడుల సమయంలో దేవుడు మనలను కాపాడతాడు. దేవునికి నమ్మకంగా ఉండడం ద్వారా చెడుపై విజయం సాధించవచ్చు.

## పట్టుదల

చర్చి సభ్యులు పని చేయడం మానేసి, క్రమరహితంగా మరియు అవిధేయులుగా మారినందున, పాల్ వారిని శిక్షించాడు. ధైర్యాన్ని, నిజమైన క్రైస్తవ ప్రవర్తనను చూపించాలని ఆయన వారిని పిలిచాడు. మనం సరైన పని చేయడంలో మనం ఎప్పుడూ అలసిపోకూడదు, నిష్క్రమించకూడదు. మన సమయాన్ని మరియు ప్రతిభను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మనం పట్టుదలతో ఉండవచ్చు. మన సహనానికి ప్రతిఫలం లభిస్తుంది.